10వ అధ్యాయము

# నూతన జన్మ

ప్రభువైన యేసుక్రీస్తును నమ్మి విశ్వసించి మరియు మారు మనస్సు పొందిన వారు తిరిగి "జన్మించిన వారు." తిరిగి జన్మించుట అనగానేమి? ఈ అధ్యాయమంతయు దీని గురించే చెప్పబడింది.

తిరిగి జన్మించుట అనే విషయాన్ని మనం బాగుగా అర్థం చేసుకోవాలంటే మొదట మానవుల స్వభావము గురించి అర్థం చేసుకొనుట మంచిది. పరిశుద్ధ లేఖనములు మనము కేవలం శరీర సంబంధమైనవారమే కాక ఆత్మసంబంధమైన వారమని కూడా బోధిస్తున్నవి. ఉదాహరణకు పౌలు ఇలా వ్రాశాడు:

> సమాధానకర్తయగు దేవుడే మిమ్మును సంపూర్ణముగా పరిశుద్ధపరచునుగాక. మీ ఆత్మయు జీవమును శరీరమును మన ప్రభువైన యేసుక్రీస్తు రాకడ యందు నిందారహితము గాను సంపూర్ణముగాను ఉండునట్లు కాపాడబడునుగాక (1 థెస్స5:23).

పౌలు సూచించిన విధంగా మనలో మూడు భాగాలు ఉన్నాయి అని చెప్పవచ్చు అవి ప్రాణ ఆత్మ శరీరములు. పరిశుద్ధ లేఖనము ఈ మూడింటిని గూర్చి క్లుప్తముగా నిర్వచనము చూపుట లేదు కావున మన స్వశక్తి ద్వార వాటికి ఉన్న వ్యత్యాసాలను వాక్యమేమి బయలు పరుస్తోందో దానిని అర్థం చేసికొనుటకు ప్రయత్నం చేద్దాం. మనము సాధారణంగా మన ***శరీరమును*** భౌతికమైనదిగా పరిగణిస్తాం అనగా మాంసము, రక్తము మరియు ఎముకలు మొదలగునవి. మన ***ఆత్మ*** మన జ్ఞానము తెలివి తేటలు మరియు ఉద్వేగము అని చెప్పవచ్చు అంటే ఇది మనసుకు మెదడుకు సంబంధించినది. మన ***జీవము*** మన ఆత్మీయమైనది లేదా అపొస్తలుడైన పేతురు వివరించినట్లుగా "మన హృదయపు అంతరంగ పురుషుడు" (1 పేతురు 3:4).

ఆత్మ మన నేత్రములకు అగుపడదు కనుక అర్థము చేసుకోలేని వారు దీని ఉనికి×ని నమ్మటం లేదు. మనందరము ఆత్మసంబంధులమని బైబిలు స్పష్టముగా చెబుతున్నది. మానవుడు మరణించిన తరువాత అతని శరీరము మాత్రమే పనిచేయటం ఆగిపోతుంది కాని అతని ఆత్మ జీవము రెండును తమ విధులు నిర్వర్తిస్తుంటాయి అని లేఖనములు చెబుతున్నాయి. తీర్పు నిమిత్తం దేవునిముందు నిలబడుటకు గాను మరణమునందు అవి శరీరమునుండి విడిపోతాయి (ఒకటిగా) (హెబ్రీ 9:27). తీర్పు తీర్చబడిన తరువాత అవి నరకమునకు గాని పరలోకమునకు గాని పంపబడుతాయి. పునరుత్థాన దినమందు ప్రతి మనిషి యొక్క ఆత్మ జీవము తిరిగి వారి శరీరములోనికి వస్తాయి.

# మానవుని ఆత్మ యొక్క నిర్వచనము

పేతురు తన పత్రికలో ఆత్మ "అంతరంగ పురుషుడి"గా పేర్కొంటూ ఆత్మ అనునది ఒక ***వ్యక్తిగా*** చూపిస్తున్నాడు. పౌలు కూడా ఆత్మను గూర్చి "అంతరంగ పురుషుడు" అని చెప్పుచున్నాడు అనగా మానవుని ఆత్మ ఒక శక్తి లేక ఒక భావన కాదు కాని అది ఒక వ్యక్తి అని సూచిస్తున్నాడు:

> కావున మేము అధైర్యపడము మా బాహ్యపురుషుడు కృశించుచున్నను,
> ఆంతర్య పురుషుడు దినదినము నూతన పరచబడుచున్నాడు
> (2కొరింథీ 4:16).

"బాహ్యపురుషుడు" ఈ బౌతికమైన శరీరముగా సూచిస్తున్నది, కాగా "అంతరంగ పురుషుడు" మన ఆత్మ అని వివరిస్తున్నది. మన శరీరము దినదినము వృద్ధ్యాప్యములోనికి వచ్చుచుండగా ఆత్మ ప్రతిదినము నూతన పరచబడుచున్నది.

మనము గమనించినట్లయితే పౌలు ఈ శరీరమును మరియు ఆత్మను ఒక ***వ్యక్తి***గా సూచిస్తున్నాడు. కావున నీవు ఆత్మను గురించి ఊహించుకున్నప్పుడు అది ఓ మేఘము లాగా ఊహించుకోవద్దు. నీ రూపములో కనబడే ఒక ***వ్యక్తిగా*** ఊహించటం మంచిది. నీ శరీరము వృద్ధ్యాప్యము పొందినది కదా అని నీ ఆత్మ కూడా వృద్యాప్యము లోనికి మారిందని అనుకోవద్దు. ఒకసారి నీ యవ్వన దశలో ఎలా ఉన్నావో ఊహించుకో ఎందుకంటే నీ ఆత్మ ముసలిదగుట లేదు! ప్రతిదినము నూతన పరచబడుచున్నది. నీలో ఆత్మ నీ దేహములో ఒక భాగమే అదే తిరిగి జన్మిస్తున్నది (యేసుక్రీస్తునందు విశ్వాసముంచితేనే). నీ ఆత్మ దేవుని ఆత్మతో ఏకమవుతుంది(1కొరింథీ 6:17). ఆయనే యేసుప్రభువును వెంబడించుటకు నడిపిస్తాడు (రోమా 10:14).

పరిశుద్ధ గ్రంథము దేవుడు ఆత్మ అనిబోధిస్తున్నది (యోహాను 4:24) దేవదూతలు మరియు దయ్యములు కూడా ఆత్మలని పిలవబడుతున్నాయి. వారందరికి ఆకారము ఉన్నది వారందరు కూడా ఆత్మీయ రాజ్యములో నివసిస్తారు. ఈ మహిమగల లేక ఆత్మీయ రాజ్యమును ఎవ్వరు జ్ఞానేంద్రియములతో చూడలేరు. ఈ ఆత్మీయ రాజ్యమును మన జ్ఞానేంద్రియములతో అందుకోవాలని చేసే ప్రయత్నం రేడియో తరంగాలను చేతితో తాకాలనిచేసే ప్రయత్నముతో పోల్చవచ్చు. మనచుట్టూ ఉన్న రేడియో తరంగాలను మన జ్ఞానేంద్రియములతో గ్రహించలేము కాని అంతమాత్రము చేత అవి లేవు అని నిరూపించలేము. కేవలం రేడియో ఆన్ చేయటం ద్వార మాత్రమే వాటిని మనం గుర్తించగలము.

ఆత్మసంబంధమైన లోకములో కూడా ఇది వాస్తవం. మన ఇంద్రియ జ్ఞానముతో ఈ లోకాన్ని చూడనంత మాత్రాన అది లేదని నిరూపించలేము. అది ఉన్నది మానవులు దానిని గ్రహించినా గ్రహించలేక పోయినా మనమందరము ఆ లోక సంబంధులము ఎందుకనగా మనమందరము జీవాత్ములము కనుక. మనం మారుమనస్సు పొందక పోయినచో సాతాను సంబంధులమవుతాము మారుమనస్సు పొందియున్నయెడల దేవుని సంబంధులమవుతాము.

కొంతమంది తమ ఆత్మ ద్వార ఈ ఆత్మసంబంధమైన లోకముతో ఏవిధంగా సంబంధము కలిగియుండాలో తెలుసుకుంటారు. కాని వారు సాతాను సామ్రాజ్యముతో సంబంధము పెట్టుకుంటారు అది చీకటి రాజ్యం.

## నిత్యముండు దేహములు

ఈ అంశములో మన శరీర విషయము గూర్చి తెలుసుకుందాము. ఈ దేహము శాశ్వతము కాదు ఏదో ఒకరోజున మన శరీరములు మరణించవలసిందే. దేవుడు ఒకదినమున మరణించిన వారిని పునరుత్థానము చేస్తాడని యేసు చెప్పాడు.

> దీనికి ఆశ్చర్యపడకుడి ఒక కాలము వచ్చుచున్నది ఆ కాలమున సమాధులలో నున్న వారందరు ఆయన శబ్దము విని మేలు చేసిన వారు జీవ పునరుత్థానమునకును కీడు చేసినవారు తీర్పు పునరుత్థానమునకును బయటికి వచ్చెదరు (యోహాను 5:28-29)

అపొస్తలుడైన యోహాను ప్రకటన గ్రంథములో ఈ విధంగా వ్రాసాడు. నీతిమంతులు పునరుత్థానము చెందిన, వెయ్యి సంవత్సరముల తరువాత అనీతిమంతులు పునరుత్థానము చెందుతారు:

> యేసు విషయమై తామిచ్చిన సాక్ష్యము నిమిత్తమును దేవుని వాక్యము నిమిత్తమును శిరచ్ఛేదము చేయబడిన వారి ఆత్మలను చూచితిని వారు బ్రతికిన వారై వెయ్యి సంవత్సరములు క్రీస్తుతో కూడా రాజ్యము చేసిరి. ఆ వెయ్యి సంవత్సరములు గడుచువరకు కడమ మృతులు బ్రతుకలేదు. ఇదియే మొదటి పునరుత్థానము.[50] ఈ మొదటి పునరుత్థానములో పాలుగలవారు ధన్యులును పరిశుద్ధులునై యుందురు. ఇట్టివారి మీద రెండవ మరణమునకు అధికారము లేదు. వారు దేవునికిని క్రీస్తుకును యాజకులై క్రీస్తుతో కూడ వెయ్యి సంవత్సరములు రాజ్యము చేయుదురు (ప్రకటన 20:4-6).

యేసు సంఘమును ఎత్తుకొని పోవుటకు రెండవసారి వచ్చినప్పుడు మరణించిన నీతిమంతులందరును పునరుత్థానము చెందుతారు అని వారు పరిశుద్ధులతో కలసి యేసుతో పరలోకమున కెత్తబడతారు అని పరిశుద్ధ గ్రంథములో చెప్పబడింది.

> యేసు మృతిపొంది తిరిగి లేచెనని మనము నమ్మినయెడల అదే ప్రకారము యేసునందు నిద్రించినవారిని దేవుడాయనతో కూడ వెంటబెట్టుకొని వచ్చును. మేము ప్రభువు మాటను బట్టి మీతో

---

[50] యోహాను దీనిని "**మొదటి** పునరుత్థానముగా" చెబుతున్నాడు గనుక, దీనికి ముందుగా విస్తారమైన పునరుత్థానములు ఏవీ జరిగియుండలేదని మనం భావించాలి. ఇది, యేసు రాకడకు ముందు ప్రపంచ శ్రమల అంతములో జరుగుతుంది గనుక, శ్రమలకు ముందు సంఘం ఎత్తబడుట అనెడి వాదనకు ఇది వ్యతిరేకముగా ఉంది. 1 థెస్స 4:13-17 ప్రకారంగా, సంఘం యెత్తబడేటప్పుడు యేసు పరలోకం నుండి దిగివచ్చేసమయంలో, ఒక సామూహిక పునరుత్థానము జరుగుతుంది. దీనిని మనము, ***ప్రభువు రాకడ మరియు యుగాంతము*** అనెడి అధ్యాయంలో వివరంగా తెలుసుకుంటాము.

> చెప్పునదేమనగా ప్రభువు రాకడవరకు సజీవులమై నిలిచియుండు మనము నిద్రించిన వారికంటె ముందుగా ఆయన సన్నిధి చేరము. ఆర్భాటముతోను ప్రధాన దూతశబ్దముతోను దేవుని బూరతోను పరలోకమునుండి ప్రభువు దిగివచ్చును క్రీస్తునందుండి మృతులైన వారు మొదట లేతురు (1థెస్స 4:14-17).

ఆది మానవున్ని దేవుడు నేల మంటితో నిర్మించాడు. అదే మూల పదార్థముతో అనగా మట్టిలోనుండి మరల వేరు వేరు మనుష్యులను నిర్మించుటలో పెద్ద కష్టమైన పనికాదు. అందుకని పౌలు ఈవిధంగా వ్రాశాడు:

> మృతుల పునరుత్థానమును అలాగే శరీరము క్షయమైనదిగా విత్తబడి అక్షయమైనదిగా లేపబడును. ఘనహీనమైనదిగా విత్తబడి మహిమగలదిగా లేపబడును. బలహీనమైనదిగా విత్తబడి బలమైనదిగా లేపబడును. ప్రకృతి సంబంధమైన శరీరముగా విత్తబడి ఆత్మసంబంధ శరీరముగా లేపబడును. సహోదరులారా నేను చెప్పునది ఏమనగా రక్తమాంసములు దేవుని రాజ్యమును స్వతంత్రించుకొన నేరవు క్షయత అక్షయతను స్వతంత్రించుకొనదు. ఇదిగో మీకు ఒక మర్మము తెలుపుచున్నాను మన మందరము నిద్రించుదుముగాని నిమిషములో ఒక రెప్పపాటున కడబూర మ్రోగగానే మనమందరము మార్పు పొందుదుము. బూరమ్రోగును అప్పుడు మృతులు అక్షయలుగా లేపబడుదురు. మనము మార్పు పొందుదుము క్షయమైన శరీరము అక్షయతను ధరించు కొనవలసియున్నది. మర్త్యమైన యీ శరీరము అమర్త్యతను ధరించు కొనవలసియున్నది (1కొరింథీ 15:42-44, 50-53).

ఇక్కడ గమనించండి నూతన శరీరము యొక్క ప్రత్యేకమైన స్వభావమేమనగా ఇది అమర్త్యము మరియు నాశనము కాదు. ఎన్నటికి వృద్యాప్యములోకి రారు, రోగము రాదు, చనిపోరు. యేసు పునరుత్థానము చెందినప్పుడు యేసు శరీరము ఎలాగ ఉన్నదో అదేవిధంగా మన శరీరములు కూడ ఉంటాయి.

మన పౌరస్థితి పరలోకమునందున్నది. అక్కడ నుండి ప్రభువైన యేసు క్రీస్తు అను రక్షకుని నిమిత్తము కనిపెట్టుకొనియున్నాము. సమస్తమును తనకు లోపరచుకొనజాలిన శక్తిని బట్టి ***ఆయన మన దీన శరీరమును తన మహిమగల శరీరమునకు సమరూపము గలదానిగా మార్చును*** (ఫిలిప్పీ 3:20-21).

> ఈ ఆశ్చర్యకరమైన సత్యమును అపొస్తలుడైన పౌలు స్థిరపరచుచున్నాడు: ప్రియులారా యిప్పుడు మనము దేవుని పిల్లలమైయున్నాము. మనమిక ఏమవుదుమో అది ఇంక ప్రత్యక్షపరచబడలేదు గాని **ఆయన**

**ప్రత్యక్షమైనప్పుడు ఆయన యున్నట్లుగానే ఆయనను చూతుము**

***గనుక ఆయనను పోలియుందుమని*** యెరుగుదుము (1యోహాను 3:2)

ఈ సత్యము సంపూర్ణముగా అర్థము చేసికొనుటకు అసాధ్యమైనప్పటికి మనము నమ్మి మనముందుంచబడిన దాని విషయమై సంతోషించెదము![51]

## నూతన జన్మ గురించి యేసు వ్యాఖ్యానం

యేసు ఒక మతగురువు అయిన నికోదేము అనబడిన వ్యక్తితో పరిశుద్ధాత్మ కార్యం ద్వార మానవుని ఆత్మ నూతనజన్మ యెత్తుట యొక్క ఆవశ్యకతను గురించి మాట్లాడాడు:

అందుకు యేసు అతనితో ఒకడు క్రొత్తగా జన్మించితేనే కాని అతడు దేవుని రాజ్యమును చూడలేడని నీతో నిశ్చయముగా చెప్పుచున్నాననెను. అందుకు నికోదేము ముసలివాడైన మనుష్యుడేలాగు జన్మింపగలడు రెండవమారు తల్లి గర్భమును ప్రవేశించి జన్మింపగలడా అని ఆయనను అడుగగా యేసు ఇట్లనెను. వీడు నీటి మూలముగాను ఆత్మమూలముగాను జన్మించితేనే గాని దేవుని రాజ్యములో ప్రవేశింపలేడని నీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. శరీర మూలముగా జన్మించునది శరీరమును ఆత్మమూలముగా జన్మించినది ఆత్మయునైయున్నది. మీరు క్రొత్తగా జన్మింపవలెనని నేను నీతో చెప్పినందుకు ఆశ్చర్యపడవద్దు (యోహాను 3:3-7)

ఒకడు నూతనముగా జన్మించితేనే గాని దేవుని రాజ్యములో ప్రవేశింపడు అని యేసు చెప్పినప్పుడు నికోదేము శరీరక జన్మ అని అనుకున్నాడు. కాని యేసు ఆత్మీయ జన్మ గూర్చి మాట్లాడుచున్నానని స్పష్టముగా వివరించాడు. అంటే ఒక వ్యక్తి ఆత్మతో తిరిగి జన్మించవలసిందే.

మన ఆత్మలు తిరిగి జన్మించవలసిందే, ఎందుకంటే మన ఆత్మలు అంటు వ్యాధివలె పాపముతో, దుష్టత్వముతో పాపపు స్వభావముతో సోకి ఉన్నది. పాపపు స్వభావము అనేక మార్లు బైబిలులో ***మరణముగా*** ఉదహరించబడినది. మనము అర్థం చేసికొనుటకు చెడుస్వభావమును ***ఆత్మీయ మరణముగా*** అనుకుందాం అప్పుడు దీనికి మరియు శారీరక మరణమునకు మధ్య వ్యత్యాసము చూపగలము ( ఇదెప్పుడంటే మానవ శరీరము మరణించిన తరువాత).

ఆత్మీయ మరణము యొక్క నిర్వచనము

ఎఫెసీయులకు పౌలు ఆత్మీయ మరణమంటే ఏమిటో పౌలు వివరంగా వివరిస్తున్నాడు:

మీ అపరాధముల చేతను పాపముల చేతను మీరు చచ్చిన వారై
యుండగా ఆయన మిమ్మును క్రీస్తుతో కూడా బ్రతికించెను. మీరు
వాటిని చేయుచు వాయుమండల సంబంధమైన అధిపతిని అనగా

---

[51] పునరుత్థానము గురించి మరియెక్కువగా ధ్యానించవలెనంటే, దానియేలు 12:1-2; యోహాను 11:23-26; అ.కార్యములు 24:14-15; 1 కొరింథీ 15:1-57 చూడుము.

అవిధేయులైన వారిని ఇప్పుడు ప్రేరేపించు శక్తికి అధిపతిని అనుసరించి యీ ప్రపంచ ధర్మము చొప్పున మునుపు నడుచుకొంటిరి వారితో కలిపి మనమందరమును శరీరము యొక్కయు మనస్సు యొక్కయు కోరికలను నెరవేర్చుకొనుచు మన శరీరాశలను అనుసరించి మునుపు ప్రవర్తించుచు కడమవారివలెనే స్వభావసిద్దముగా దైవోగ్రతకు పాత్రులమైయుంటిమి (ఎపెసీ 2:1-3)

పౌలు స్పష్టముగా శరీర, మరణ సంబంధం చూపుటలేదు, ఎందుకనగా ఆయన శరీరకముగా జీవించుచున్న వారికి వ్రాస్తున్నాడు. అయినప్పటికి "మీ అపరాధముల చేతను పాపముల చేతను మీరు చచ్చినవారై యున్నారు" అని పలికాడు. పాపమే ఆత్మీయ మరణమునకు తలుపును తెరుస్తుంది (రోమా 5:12). ఆత్మీయంగా మృతులుగా ఉండుట అంటే నీలో పాపపు స్వభావము ఉన్నదని. పౌలు చెప్పినది ఒకసారి గమనిద్దాం వారు "**స్వభావసిద్ధముగా** దైవోగ్రతకు పాత్రులైయుంటిరి"

ఆత్మీయ మృతులు అంటే మన ఆత్మలో సాతాను స్వభావము లక్షణములు ఉండుట. పౌలు అంటున్నాడు ఆత్మీయంగా మరణించినవారు "వాయుమండల సంబంధమైన అధిపతి గుణగణాలు" కలిగివుంటారు వారిలో అవి పనిచేస్తాయి. వాయుమండల సంబంధమైన అధిపతి ఎవరోకాదు అపవాదియగు సాతాను (ఎఫెసీ 6:12) ఈ దురాత్మ రక్షింపబడని వారందరిలో పనిచేస్తుంటాడు.

యేసు పునరుద్ధానములేని యూదులనుద్దేశించి ఈలాగు పలికాడు:

మీరు మీ తండ్రియగు అపవాది సంబంధులు, మీ తండ్రి దురాశలు నెరవేర్చ గోరుచున్నారు. ఆదినుండి వాడు నరహంతకుడై యుండి, సత్యమందు నిలిచిన వాడుకాడు. వానియందు సత్యమే లేదు. వాడు అబద్ధమాడునప్పుడు తన స్వభావము అనుసరించియే మాటలాడును. వాడు అబద్ధికుడును అబద్ధములకు జనకుడైయున్నాడు (యోహాను 8:44)

ఆత్మీయంగా చూస్తే తిరిగి జన్మించని వారు సాతాను స్వభావమును వారి ఆత్మలలో కలిగియుండటమే కాక సాతానే వారి ఆత్మలకు తండ్రియై యుంటాడు. వారు దురాత్మవలె ప్రవర్తిస్తారు. వారు అబద్ధికులు, నరహంతకులు.

రక్షింపబడని వారందరు నరహంతకులు అని చెప్పుట లేదు కాని హంతకులకున్న ద్వేషమునే కలిగివుంటారు. వారు ఈ ద్వేషముతో ప్రేరేపించబడినప్పుడు హత్య చేయగలుగుతారు. కొన్ని దేశాలలో గర్భస్రావము చట్టరీత్యా అనుమతించబడటం చూస్తే, ఈ సత్యము రుజువవుతుంది. రక్షణపొందని వారు ప్రసవించక మునుపే వారి సొంత బిడ్డలను చంపుకుంటారు.

అందుకనే ఒకవ్యక్తి ఆత్మీయంగా తిరిగి జన్మించే అనుభవాన్ని పొందాలి. ఆ విధంగా చేసినయెడల ఆ వ్యక్తి నుండి పాపము సాతాను స్వభావము తీసివేయబడి దేవుని పరిశుద్ధమైన స్వభావముతో అతని ఆత్మ నింపబడుతుంది. దేవుని పరిశుద్ధాత్మ అతని ఆత్మలో నివసిస్తుంది. ఇక అతడు "ఆత్మీయంగా మృతుడు"కానేకాదు కాని ఇక మీదట "ఆత్మీయంగా

జీవించువాడై" యుంటాడు. అతని ఆత్మ మరణించినది కాదు కాని దేవునిలో సజీవంగా ఉంటుంది. అతడు సాతాను బిడ్డగా ఉండుటకు బదులుగా ఇక మీదట దేవుని బిడ్డగా ఉంటాడు.

## మార్పు అనునది నూతనజన్మకు ప్రత్యామ్నాయము కాదు

రక్షింపబడని ప్రజలు ఆత్మీయంగా మృతులు కావటం మూలాన వారి సొంత దిద్దుబాటు వలన ఎంత స్వప్రయత్నము చేసిన వారు రక్షింపబడరు. రక్షణపొందని జనులకు నూతన స్వభావము అవసరము కేవలం బహిరంగంగా కనిపించే క్రియలు మాత్రం సరిపోదు. పందిని తీసుకొని శుభ్రముగా కడిగి పరిమళతైలము పూసి దానిమెడ చుట్టూ చక్కటి రిబ్బను కట్టవచ్చు. కాని మన ఎదురుగా కడగబడి శుభ్రముగా ఉన్న పంది మాత్రమే, అయినను ఆ పంది స్వభావము మారదు. అతి త్వరలోనే, అది మరల బురదలోకి వెళ్ళుతుంది.

తిరిగి జన్మించని వారి విషయము కూడా అంతే. వారు బయటకు శుభ్రముగా కనిపించవచ్చు గాని వారు లోపల మార్పువుండదు యదావిధిగా ఉంటారు. యేసు తన కాలములోని  మత పెద్దలతో ఇలా అన్నాడు:

> అయ్యో వేషధారులైన శాస్త్రులారా పరిశయ్యులారా మీరు గిన్నెయు పళ్ళెమును వెలుపట శుద్ధి చేయుదురు గాని అవి లోపల దోపుతోను అజితేంద్రియత్వముతోను నిండియున్నది. గ్రుడ్డి పరిసయ్యుడా గిన్నెయు పళ్లెమును వెలుపల శుద్ధియగునట్లుగా ముందు వాటిలోపల శుద్ధిచేయుము. అయ్యో వేషధారులైన శాస్త్రులారా పరిసయ్యులారా, మీరు సున్నము కొట్టిన సమాధులను పోలి యున్నారు. అవి వెలుపల శృంగారముగా అగుపడును గాని లోపల చచ్చిన వారి ఎముకలతోను సమస్త కల్మషముతోను నిండియున్నవి. అలాగే మీరు వెలుపల మనుష్యులకు నీతిమంతులుగా నగపడుచున్నారు గాని లోపల వేషధారణతోను అక్రమముతోను నిండియున్నారు (మత్తయి 23:25-28).

యేసు మాటలు అన్నియు పైకి భక్తిగలవారిగా కనిపిస్తు పరిశుద్ధాత్మ యొక్క నూతన జన్మ అనుభవం పొందని వారి గురించి వివరిస్తున్నాయి. నూతన జన్మ మనిషి యొక్క అంతరంగాన్ని మరియు వెలుపల ఉన్న దానిని శుభ్రపరుస్తుంది.

## ఆత్మ తిరిగి జన్మించినప్పుడు జీవమునకు ఏమౌతుంది?

ఒక వ్యక్తి జీవము తిరిగి జన్మించినప్పుడు తనలో ఆత్మ మార్పు లేనిదిగా ఏ ప్రభావము లేకుండా ఉంటుంది. (అతను యేసును వెంబడించాలని తన మనస్సులో  తప్ప). మనము ఆయన బిడ్డలుగా ఎంచబడిన తరువాత మనలో మార్పు రావాలని దేవుడు కోరుకుంటాడు. మన జీవము (మనస్సులు) దేవుని వాక్యముతో నవీకరణము చేసుకోవాలి. అప్పుడు ఆయన ఆలోచించిన రీతిగా మనం ఆలోచిస్తాము. మరల తిరిగి మన మనస్సులను దేవునికి సమర్పించు కొనుట ద్వార ఎడతెగని మార్పు మనలో వస్తుంది. యేసును పోలి జీవించే

వారిగా ఉన్నతమైన స్థితికి చేరుస్తుంది.

మీరు ఈ లోక మర్యాదను అనుసరింపక ఉత్తమమును అను కూలమును సంపూర్ణమునై యున్న దేవుని చిత్తమేదో పరీక్షించి తెలిసికొనునట్లు మీ మనస్సు మారి నూతన మగుట వలన రూపాంతరము పొందును (రోమా 12:2)

యాకోబు కూడా ఒక విశ్వాసిలో రావలసిన మార్పును వ్రాస్తున్నాడు:

మీ ఆత్మలను రక్షించుటకు శక్తిగల వాక్యమును సాత్వికముతో అంగీకరించుడి (యాకోబు 1:21).

గమనించండి, యాకోబు క్రైస్తవులకు వ్రాస్తున్నాడు. ప్రజలు ఆత్మ ద్వార తిరిగి జన్మించిన వారు. వారి ఆత్మలను రక్షించుకొనుటకు వారు దేవుని వాక్యాన్ని వినయముగా అంగీకరించాలి. శక్తిగల వాక్యాన్ని సాత్వికంగా వారి హృదయములో "నాటింపచేసుకోవాలి." అందుచేతనే నూతన విశ్వాసులు దేవుని వాక్యము చేత బోధించబడాలి.

## మిగిలిన పాత స్వభావము

క్రైస్తవులు నూతన జన్మ ఎత్తిన తరువాత, వెంటనే వారిలో రెండు స్వభావములు ఉన్నట్లు తెలుసుకుంటారు ఈ అనుభవమునే పౌలు "ఆత్మకు మరియు శరీరమునకు" మధ్య జరిగే యుద్ధం:

శరీరము ఆత్మకును, ఆత్మ శరీరముకును విరోధముగా ఆపేక్షించును ఇవి యొకదానికొకటి వ్యతిరేకముగా ఉన్నవి గనుక మీరేమి చేయ నిశ్చయింతురో వాటిని చేయకుందురు (గలతీ 5:17)

మిగిలిన పాత పాపపు స్వభావమునే పౌలు శరీరము అని తెలుపుచున్నాడు. మనలోవున్న ఈ రెండు స్వభావములే వేరు వేరు ఆశలు కోరికలు పుట్టిస్తాయి. వీటికి లోనైన యెడల వేరు వేరు కార్యక్రమములను జీవితవిధానమును పుట్టిస్తాయి. "శరీరసంబంధమైన క్రియలు" మరియు "ఆత్మ సంబంధమైన క్రియలకు" ఉన్న వ్యత్యాసాన్ని పౌలు చూపిస్తున్నాడు:

శరీరకార్యములు స్పష్టమైయున్నవి. అవేవనగా జారత్వము, అపవిత్రత, కాముకత్వము, విగ్రహారాధన, అభిచారము, ద్వేషములు, కలహములు, మత్సరములు, క్రోధములు, కక్షలు, బేధములు, విమతములు, అసూయలు, మత్తతలు, అల్లరితోకూడిన ఆటపాటలు మొదలైనవి. వీటిని గూర్చి నేను మునుపు చెప్పిన ప్రకారము ఇట్టి వాటిని చేయువారు దేవుని రాజ్యమును స్వతంత్రించు కొనరని మీతో స్పష్టముగా చెప్పుచున్నాను. అయితే ఆత్మఫలమేమనగా ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘ శాంతము, దయాళుత్వము, మంచితనము, విశ్వాసము, సాత్వికము, ఆశానిగ్రహము. ఇట్టివాటికి విరోధమైన నియమమేదియు లేదు. క్రీస్తు యేసు సంబంధులు శరీరమును దాని యిచ్ఛలతోను దురాశలతోను సిలువవేసియున్నారు (గలతీ 5:19-24).

క్రైస్తవులు శరీరాశలకు లోనగుట సాధ్యమేనని పౌలు స్పష్టంగా తెలియజేస్తున్నాడు. లేకపోతే పౌలు శరీరాశలకులోనై శరీరకోరికలు అనుభవిస్తు శోధనలలో పడినట్లయితే పరలోక రాజ్యమును స్వతంత్రించుకొనరు అనిచెప్పేవాడు కాదు. రోమీయులకు వ్రాసిన పత్రికలో పౌలు క్రైస్తవులకున్న రెండు స్వభావముల గురించి వ్రాశాడు మరియు శారీరక శోధనలలో పడినట్లయితే దాని పర్యవసానమును గురించి హెచ్చరించాడు:

క్రీస్తు మీలో నున్న యెడల మీ శరీరము పాప విషయమై మృతమైనది గాని మీ 1మీరు శరీరేచ్ఛలను నెరవేర్చరు (గలతీ 5:16).

శరీర వాంఛలను అదిగమించుటకు ఒక అద్భుతమైన సూత్రము లేదు. పౌలు ఏమి చెప్పుచున్నాడంటే ఆత్మానుసారముగా నడుచుకొనుడి అప్పుడు మీరు శరీరేచ్ఛలను నెరవేర్చరు (గలతీ 5:16). ఈ విషయములో ఏ క్రైస్తవునికి మరొక క్రైస్తవుని మీద అధికారము లేదు. ఆత్మాను సారముగా నడుచుకొనుట మనము సొంతముగా తీసుకొనవలసిన నిర్ణయము. మనము ఎంతవరకు దేవునికి భయభక్తులుగా ఉన్నాము అనునది ఎంతవరకు మన శరీర కోర్కెలను జయిస్తున్నాము అను దానిని బట్టి చెప్పవచ్చు.

పౌలు ఇలా వ్రాశాడు:

మనము ఆత్మననుసరించి జీవించు వారమైతిమా ఆత్మను అనుసరించి క్రమముగా నడుచుకొందురు (గలతీ5:24)

పౌలేమంటున్నాడంటే యేసు క్రీస్తుకు చెందిన వారు శరీరమును సిలువవేసారు. ఇది మనము మారుమనస్సు పొంది మరియు యేసుక్రీస్తుకు విధేయతకలిగివున్నప్పుడు జరుగుతుంది. దేవునికి విధేయత కలిగి మరియు పాపమును జయించి దేవుణ్ని వెంబడించాలని నిర్ణయించుకొని మన పాపపు స్వభావమును సిలువవేసియున్నాము. అందుకని మన పాపపు స్వభావమును సిలువ వేయుట మాత్రమే ప్రాముఖ్యమైన విషయం కాదు కాని శరీరమును సిలువ వేసిన స్థితిలోనే ఉంచాలి.

శరీరమును పాపపు స్వభావమును సిలువ వేయుట అంత సులభము కాదు గాని అది సాధ్యమే. మన అంతరాత్మ నడిపింపు ద్వార ప్రవర్తించినట్లయితే శరీర ఆశలకు లోనవకుండా అప్పుడు మనము క్రీస్తును పోలిన జీవితాన్ని జీవిస్తు ఆయన ఎదుట పరిశుద్ధముగా నడుచుకొనగలము.

## నూతనంగా సృష్టించబడిన ఆత్మస్వభావము

మనలో నూతనంగా సృష్టించబడిన ఆత్మను వర్ణించుటకు ఒక మాట ఉన్నది. ఆమాటే **యేసు**. పరిశుద్ధాత్మ ద్వారా మనకు యేసు స్వభావమును పోలిన స్వభావమున్నది. వాస్తవానికి యేసు స్వభావమే మనలో నివసిస్తున్నది. అందుకే పౌలు ఈ విధంగా వ్రాస్తున్నాడు:

నేను క్రీస్తుతో కూడ సిలువవేయబడియున్నాను. ఇకను జీవించు వాడను నేను కాను. క్రీస్తే నా యందు జీవించుచున్న జీవితము నన్ను ప్రేమించి నాకొరకు తన్ను తాను అప్పగించుకొనిన దేవుని కుమారుని యందలి విశ్వాసము వలన జీవించుచున్నాను (గలతీ 2:20).

యేసు శక్తి సామర్థ్యాలు మరియు యేసు స్వభావము మనలో ఉన్నందున మనము యేసును పోలి జీవించుటకు శక్తి కలిగియున్నాము. క్రీస్తును పోలి జీవించుటకు మనకు నిజంగా **అధికమైన** ప్రేమ, సహనము లేక ఆశానిగ్రహము ఇవన్నియు అవసరము లేదు. ఎందుకనగా మనలో ఇంకా ఎక్కువ ప్రేమ, సహనము, ఆశానిగ్రహము కలిగిన వ్యక్తి మనలో నివసిస్తున్నాడు. మనము చేయవలసిందల్లా ఒకటే ఆయన్ని మన జీవితంలోనికి ఆహ్వానించటం.

అపవాది అనేవాడు మనతో ఉన్నాడు. వాడు ఎల్లప్పుడు యేసు మంచి స్వభావమునకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేస్తుంటాడు. మన ద్వార యేసు స్వభావము కనపరచనీయకుండా వాడు  అటంకపరుస్తుంటాడు. అనగా మనము శరీరానుసారంగా నడుచుకునేలా ప్రోద్భలిస్తాడు. అందుకనే పౌలు మన శరీరమును **సిలువవేయాలి** అని చెప్పడంలో ఆశ్చర్యపోవలసిన పనిలేదు. మన శరీర కోర్కెలను అదుపులో పెట్టుకోవటానికి ఏదైన చేయాలి అది మన బాధ్యత, అలా చేయకుండా ఈ విషయంలో ఏదైన చేయమని దేవుణ్ని అడగటం మన సమయాన్ని వృధా చేసుకోవటమే. పౌలు కూడా తన శరీర స్వభావముతో చాల ఇబ్బందులకు గురి అయ్యాడు. కాని అందుకు పౌలే బాధ్యత వహించి ఎదుర్కొని విజయం పొందాడు.

> గాలిని కొట్టినట్టు నేను పోట్లాడుట లేదు గాని, ఒకవేళ ఇతరులకు
> ప్రకటించిన తరువాత నేనే భ్రష్టుడనై పోదునేమో అని నా శరీరమును
> నలుగగొట్టి దానిని లోపరచుకొనుచున్నాను (1కొరింథీ 9:27).

నీవు కూడా దేవుని యెదుట పరిశుద్ధుడిగా ఉండాలంటే నీ శరీరమును ఆత్మకు బానిసగా చేయాలి. నీవు చేయగలవు.

